www.republichindustan.in
RNI REG.NO. TELTEL/2021/83468
# రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక






## గవర్నర్ ను కలిసిన మండలి
# విపక్షనేత మధుసూధన చారి

**హైదరాబాద్30:** లోక్ భవన్ లో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను బీఆర్ఎస్ నేతలు మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి మరియు సహకార సంఘాల చైర్మన్లు కలిసారు. సింగిల్ విండో చైర్మన్లను కొనసాగించాలని గవర్నర్కు విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా మధుసూదనా చారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా సహకార సంఘాల్లో నామినేటెడ్ వ్యక్తులను నియమించాలని చూస్తోంది. ఇది సహకార సంఘాల చట్టానికి విరుద్ధం 2020లో గెలిచిన చైర్మన్లు పదవీకాలం 2025 వరకు ఉంది. ఎన్నికలు జరపకుండా తమకు అనుకూలంగా ఉన్న వారిని నామినేట్ చేయాలని చూస్తోందని అన్నారు. ఈ అంశంపై గవర్నర్కు వినతి పత్రం అందజేశాం. రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరాం . ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్నా, లీగల్ ఒపీనియన్ తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్తామని గవర్నర్ హామీ ఇచ్చారని అన్నారు.



## ఎస్ఐ ఆర్ పైన అందరు
# అవగాహన పెంచుకోవడం సంతోషం
### సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ 30:** ఎస్ఐఆర్ పైన అందరు అవగహన పెంచుకోవడం సంతోషంఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం. ఎస్ఐఆర్ లంబాడీలు,ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావొచ్చు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా మంది వలస పోయారుమహిళలకు కూడా ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావొచ్చు.ఎస్ఐఆర్ వల్ల దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉందిఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.బూత్ ఎన్ రోలర్ సాయంతో గతంలో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్ షిప్ చేయించాంఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్ గాంధీ తో సన్మానం చేయించాం.గతంలో కాంగ్రెస్ సభ్యత్వంలో కీలక పాత్ర పోషించిన ఎన్ రోలర్స్ ను ఎస్ఐఆర్ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలిడిజిటట్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంఛార్జ్ ను నియమించి

2వ పేజీలో...



# ఆపరేషన్ సిందూర్ 2.0'కు అంతా సిద్ధం
### ఆర్మీ చీఫ్

**న్యూ ఢిల్లీ మే 30 :** త్రివిధ దళాలు ఆపరేషన్ సిందూర్ 2.0 కోసం సిద్ధంగా ఉన్నాయని ఆర్మీ చీఫ్ ద్వివేది వెల్లడించారు. నేషనల్ డిఫెన్స్ అకాడమీ (ఔఆం) పాసింగ్ ఔట్ పరేడ్లో యుద్ధ సన్నద్ధతపై మాట్లాడారు. మానవ రహిత రక్షణ వ్యవస్థలను బలోపేతం చేసినట్లు తెలిపారు. కాగా అశ్నీ డ్రోన్ ప్లటూన్స్, దివ్యాస్త్ర బ్యాటరీస్తో పనిచేసే ఆర్టిలరీ, శక్తిబాన్ రెజిమెంట్స్, శౌర్య స్క్వాడ్రన్స్ వంటి అన్ఆర్మ్ సిస్టమ్స్ రివ్యూకు సిద్ధంగా ఉన్నాయి.



2వ పేజీలో...

## ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్
# కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన
### పాల్గొన్న మంత్రులు పొంగులేటి, పొన్నం, అజారుద్దీన్

**హైదరాబాద్30:** ఈ రోజు హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నెంబర్?10లో ప్రజాప్రభుత్వం నిర్మించ తలపెట్టిన డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ ఆఫీస్ మరియు ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహమ్మద్ అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ , ఎమ్మెల్యేలు దానం నాగేందర్, నవీన్ యాదవ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోపేదవారి గుమ్మం వద్దకే అనేక ప్రజా ప్రభుత్వ పథకాలు



# ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ

**హైదరాబాద్30:** తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా. కె. కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది.

2వ పేజీలో...



2వ పేజీలో...

## చదువే ప్రపంచాన్ని మార్చే
# అత్యంత శక్తివంతమైన ఆయుధం
### మంత్రి సీతక్క

**అంగన్వాడీల బలోపేతం నుంచి బాలికల సాధికారత వరకు ప్రజా ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ**

**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మహిళా వారోత్సవాల సందర్భంగా పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి సీతక్క**

**హైదరాబాద్30:** కొంగరకలాన్లోని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో మహిళా వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నేహ సంఘాల మాక్ పార్లమెంట్, "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం, అంగన్వాడీ యూనిఫార్ముల పంపిణీ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రపంచాన్ని, జీవితాన్ని మార్చే శక్తి చదువుతోనే సాధ్యమవుతుంది. ఒకవేళ జీవితంలో అన్నీ కోల్పోయినా చదువు ఉంటే మళ్లీ నిలబడగలుగుతాం" అని పేర్కొన్నారు. బాలికలు కార్పొరేటర్లు, మేయర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు కావాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## బిఆర్ఎస్ నేత చెన్నూరు
# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్ట్


హైదరాబాద్30: బిఆర్ఎస్ నేత చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ను తెలంగాణ భవన్ దగ్గర పోలీసులు అరెస్ట్ చేసారు. తరువాత నాంపల్లి పీఎస్ కు తరలించారు. ఇటీవల జరిగిన ఓ సమావేశంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బాల్కసుమన్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు, 3 రోజుల క్రితం సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో ఈరోజు ఉదయం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల సింగరేణి జీఎం కార్యాలయాన్ని తగలబెట్టాలంటూ బాల్క సుమన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు., ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యకర్తలు మిలిటెంట్ తరహాలో ఉధృత పోరాటాలు చేయాలని ఆయన పిలుపుని చ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్యలు ఉన్నాయంటూ నమోదైన కేసుల ఆధారంగానే పోలీసులు ఈ రోజు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్ అరెస్ట్ వార్తతో నాంపల్లి కోర్టు పరిసరాల్లో పోలీసుల బందోబస్తును భారీగా పెంచారు. మరోవైపు తన అరెస్ట్ వార్తలను మాత్రం బాల్క సుమన్ ఖండించారు. తాను తెలంగాణ భవన్లోనే ఉన్నానని, అరెస్టు చేస్తే చట్టపరంగా ఎదుర్కొంటానని తెలిపారు.



## రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో
# వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
### ప్రభుత్వం, రైస్ మిల్లర్లు, అధికారులు, దళారీల మధ్య నలుగుతున్న రైతులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్30:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడారు. మార్పు పేరుతో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్ల పాలన పూర్తిచేసుకున్నా, తెలంగాణ రైతుల జీవితాల్లో ఆశించిన మార్పు కనిపించడం లేదు. రైతాంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానంలోనూ ఎలాంటి మార్పు కనిపించడం లేదు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణ రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోంది. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని

2వ పేజీలో...



**ముష్కి చెరువు కబ్జాలపై ఉక్కుపాదం.. భారీ పోలీస్ బందో బస్తు మధ్య కూల్చివేతలు, కంచె ఏర్పాటు**

2వ పేజీలో...

# నార్సింగిలో 'హైడ్రా' దూకుడు

**హైదరాబాద్ 30:** హైదరాబాద్ పరిధిలోని చెరువుల సంరక్షణే ధ్యేయంగా ఏర్పడిన హైడ్రా అధికారులు శనివారం ఉదయాన్నే నార్సింగిలో మరో భారీ ఆపరేషన్ చేపట్టారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి రంగంలోకి దిగిన హైడ్రా బృందాలు.. నార్సింగిలోని ప్రముఖ ముష్కి (ముష్కిన్) చెరువు పరిరక్షణ చర్యలను వేగవంతం చేశాయి.?10 ఎకరాలు కబ్జా.. రియల్ వ్యాపారుల చేతుల్లో చెరువు స్థలం!?మొత్తం 60 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ముష్కి చెరువులో, సుమారు 10 ఎకరాల మేర చెరువు స్థలం కబ్జాకు గురైనట్లు హైడ్రా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పలువురు బిల్డర్లు చెరువు పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి పెద్ద ఎత్తున నిర్మాణాలకు పాల్పడినట్లు తేలింది.?రంగంలోకి జెసిబిలు.. 'స్కైలా' అపార్ట్మెంట్ కాంపౌండ్ వాల్ కూల్చివేత!?చెరువు ఎఫ్టీఎల్ (ఈఒఒ), బఫర్ జోన్ పరిధిలో అక్రమంగా నిర్మించిన కట్టడాలకు అధికారులు ఇప్పటికే



2వ పేజీలో...

## 111 జీవో ఎత్తివేస్తామని మీకు హామీ ఇస్తున్నా
# టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత

**మొయినాబాద్30:** తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత శనివారం మొయినాబాద్ లో తెలంగాణ రక్షణ సేన జెండా ఆవిష్కరించారు. కవిత మాట్లాడుతూ మొయినాబాద్, చేవెళ్ల ప్రజలందరికీ నమస్కారం. తెలంగాణలో కొత్త రాజకీయ శక్తిగా మనం పుట్టుకొచ్చాం. తెలంగాణ వస్తే అన్ని సమస్యలు పోతాయనుకుంటే అది జరగలేదు. ఆ లక్ష్యాలను సాధించుకోని, తెలంగాణ హక్కులను తెలంగాణ రక్షణ సేన పరిరక్షిస్తుంది. ఈ ప్రాంతంలో చూస్తే ఎకరాకు వందకోట్ల రూపాయలు పలుకుతున్న పరిస్థితి మనం చూస్తున్నామని అన్నారు.తే 120 గ్రామాలకు సంబంధించి 111 జీవోను ఎత్తివేస్తే ఇక్కడి రైతులకు మేలు జరుగుతుంది. పిల్లల పెళ్లిళ్ల కోసం ఒక పావు ఎకరం అమ్ముకున్న మంచి ధర వచ్చే పరిస్థితి ఉంటుంది. కానీ 111 జీవో ఎత్తివేస్తామని అన్ని పార్టీల వారు చెబుతున్నారు. అధికారంలోకి వచ్చాక పట్టించుకోవటం లేదు. తెలంగాణ రక్షణ సేన కచ్చితంగా అధికారంలోకి వస్తుంది. మేము 111 జీవో ఎత్తివేస్తామని మీకు హామీ ఇస్తున్నా. ఈ ప్రాంతంలో ఎక్కువ మంది రైతులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉంటారు. ఈ గుంపుమేస్త్రీ నాకు రియల్ ఎస్టేట్ వ్యాపారమే బాగా తెలుసు అని చెప్పాడు. కానీ ఆ వ్యాపారాన్ని కూడా ఊడగొట్టిండు. అందుకే గుంపు మేస్త్రీ పై పోరాటం చేయాల్సి ఉంది. చేవెళ్ల, మొయినాబాద్ ప్రజలు ఈ ప్రభుత్వం పై పోరాటానికి సిద్ధంగా ఉండాలి. మన పార్టీలోకి పెద్ద ఎత్తున మైనార్టీలు చేరారు. వాళ్ల చేరికతో
మరింత బలపడ్డాం. ఇక్కడున్న గంగా, జమునా తెహజీబ్

# నార్సింగిలో 'హైడ్రా' దూకుడు

మొదటిపేజీ తరువాయి...

నోటీసులు జారీ చేశారు. ఇందులో భాగంగానే, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ప్రసిద్ధ 'స్కైలా' (రాఎంశ్రీజీ) అపార్ట్మెంట్‌కు చెందిన కాంపౌండ్ వాల్ (రక్షణ గోడ)ను అధికారులు ఈరోజు ఉదయం జెసిబిల సహాయంతో నేలమట్టం చేశారు.?50 ఎకరాలకు కంచె.. భారీ పోలీస్ బందోబస్తు?ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు స్థానికులు, బిల్డర్ల నుంచి ప్రతిఘటన ఎదురుకాకుండా ఉండేందుకు పటిష్టమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. భారీగా పోలీస్ బలగాలను మోహరించి, వారి బందోబస్తు మధ్య ప్రస్తుతం ఆక్రమణల తొలగింపు ప్రక్రియను కొనసాగిస్తున్నారు. కబ్జాల బారిన పడకుండా మిగిలిన సుమారు 50 ఎకరాల చెరువు స్థలానికి చుట్టూ ఇరిగేషన్, హైడ్రా అధికారులు సంయుక్తంగా శాశ్వత కంచె (ఈవనిఇతినిణ) ఏర్పాటు చేసే పనులను యుద్ధప్రాతిపదికన



నిర్వహిస్తున్నారు. అధికారుల హెచ్చరిక: చెరువుల పరిరక్షణలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని, ఎంతటి వారైనా సరే ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టేది లేదని అధికారులు స్పష్టం చేశారు. చెరువు కానుకొని ఉన్న విల్లాలు, పెద్ద భవనాల్లోని తాత్కాలిక గుడిసెలను తక్షణమే ఖాళీ చేయాలని హెచ్చరించారు.

# ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన



స్థానికులకి ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు తప్పకుండా కలుగుతాయి. క్యూర్ పరిధిలో తొలివిడతగా లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా శంకుస్థాపన చేస్తాము. పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తాము, ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు కూడా చేపడతాము. పేదలకు పెద్దన్నగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్ప కానుక అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం చరిత్రలో నిలిచి పోతుందని అన్నారు. బంజారా హిల్స్ లో నిర్మించే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవన నిర్మాణం వలన వందలాది సంవత్సరాలుగా నమాజ్ చేసుకుంటున్న ముస్లిం సోదరులకు భవిష్యత్ లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించడం

మొదటిపేజీ తరువాయి...

జరిగిందని అన్నారు. చేరేలా కృషి చేస్తున్నాము. అందులో భాగంగా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు స్టాంప్స్ ఉ రిజిస్ట్రేషన్, సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా హైదరాబాద్ ఇన్నర్ రింగ్ రోడ్డులోని మూడు కార్పొరేషన్లపరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు ఆఫీస్ లకు ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని అన్నారు. ప్రభుత్వంపై ఎలాంటి నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రముఖ సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నాము. బంజారా హిల్స్ లో 30వేల చదరపు అడుగుల్లో నిర్మించే సమీకృత కార్యాలయ భవనాన్ని ఫినిక్స్ సంస్థ మరి కొద్ది నెలల్లో పూర్తి చేసి అందిచనుంది. ఈ సమీకృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు, డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ – గోల్కొండ కార్యాలయాలు ఉంటాయి. వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని రెవెన్యూ సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# రైతుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి...

విధంగా తెలంగాణలో ప్రభుత్వం, రైస్ మిల్లర్లు, అధికారులు, దళారీల మధ్య రైతులు నలిగిపోతున్నారు. రైతు ప్రయోజనాలు పక్కనపడి వ్యవస్థ మొత్తం ఇతర ప్రయోజనాల చుట్టూ తిరుగుతోంది. అన్ని వనరులు ఉన్నప్పటికీ, ప్రభుత్వ చేతగానితనం మరియు సరైన కార్యాచరణ ప్రణాళిక లేకపోవడం వల్ల పంట చేతికొచ్చిన సమయంలోనే రైతులు వర్షాల బారినపడి నష్టపోతున్నారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు 'రైతుల గోస ? బీజేపీ భరోసా' యాత్ర చేపట్టే వరకు కూడా కాంగ్రెస్ మంత్రులు కార్యాలయాల్లోనే పరిమితమయ్యారు. కొనుగోలు కేంద్రాల్లో ఎదురవుతున్న సమస్యలపై ప్రభుత్వం స్పందించకుండా కేవలం ప్రకటనలకే పరిమితమైందని అన్నారు. ధాన్యం కొనుగోళు కేంద్ర ప్రభుత్వం చేయడం లేదని ముఖ్యమంత్రి, మంత్రులు విమర్శలు చేస్తున్నారు. అయితే ధాన్యం సేకరణ కేంద్రాల నిర్వహణ, కొనుగోళ్లు, రైస్ మిల్లులకు తరలింపు వంటి బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపాలి. మిల్లులు బియ్యంగా మార్చి ఎఫ్సీఐకి అందించాలి. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సీజన్లకు కలిపి 52.24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎఫ్సీఐకి అందించేలా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరింది. అంటే దాదాపు 53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించింది. అలాంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తిస్థాయిలో కొనుగోళ్లు చేపట్టలేకపోయిందో సమాధానం చెప్పాలని అన్నారు. తమ బాధ్యతలను నిర్వర్తించకుండా కేంద్ర ప్రభుత్వంపై నెపం మోపడం సరికాదు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను కేంద్రంపై మోపే ప్రయత్నం జరుగుతోంది. గతంలో బీఆర్ఎస్, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రైతుల జీవితాలతో చెలగాటం



ఆడుతున్నాయి. రైతుల భవిష్యత్తుపై ఎలాంటి ముందుచూపు చర్యలు కనిపించడం లేదని అన్నారు. తెలంగాణలో కొనుగోలు చేసిన నాణ్యమైన సన్నబియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలించి, అక్కడి నుంచి తక్కువ నాణ్యత గల బియ్యాన్ని కొనుగోలు చేసి పేదలకు పంపిణీ చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ రైతుల ఉత్పత్తికి సరైన విలువ దక్కడం లేదు. ఇతర రాష్ట్రాల్లో అధిక ధరలకు అమ్మే బియ్యాన్ని తక్కువ ధరలకు కొనుగోలు చేసి, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారు. ఆర్ఎస్ హయాం నుంచి ప్రారంభమైన ఈ విధానం ఇప్పటికీ కొనసాగుతోంది. కొత్త వంగడాల అభివృద్ధి, సరఫరా విషయంలో కూడా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదు. అవసరానికి మించి ఉత్పత్తి జరుగుతున్నప్పటికీ మార్కెటింగ్ ప్రణాళికలు లేవని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. అఖిలపక్ష సమావేశాలు నిర్వహించాలి. రైతు సంఘాలతో చర్చలు జరపాలి. మండల, జిల్లా స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతుల సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని అయన సూచించారు.

# మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు అప్ గ్రేడ్ కావాలి

**హరీష్ రావు**

**సిద్దిపేట30:** సిద్దిపేటలో ఫోటోగ్రాఫర్ల కోసం ఏర్పాటు చేసిన వెడ్డింగ్ ఫోటోగ్రఫీ బిజినెస్ వర్క్ షాప్ కు మాజీ మంత్రి హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. హరీష్ రావు మాట్లాడుతూ వంద మాటలు చెప్పలేని భావాన్ని, సారాంశాన్ని ఒక అద్భుతమైన ఫోటో చెబుతుంది. ఫోటోగ్రఫీకి సమాజంలో అంతటి గొప్ప విలువ ఉందని అన్నారు. ప్రస్తుతం టెక్నాలజీ మారి ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్లు వచ్చాయి. ఫంక్షన్లలో అందరూ సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటున్నప్పటికీ.. ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ వృత్తికి ఉన్న డిమాండ్ ఎప్పటికీ తగ్గదు, దానికి ఎప్పుడూ మంచి భవిష్యత్తు ఉ ంటుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి కొత్త టెక్నాలజీలు వస్తున్న తరుణంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, డాక్టర్లు, లాయర్లు, రాజకీయ నాయకులు సైతం ఎప్పటికప్పుడు అప్గ్రేడ్ అవుతున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు కూడా తమ నైపుణ్యాలను అప్గ్రేడ్ చేసుకోవాలి, లేకపోతే వెనుకబడిపోతారు. మీ నైపుణ్యాలను పెంచేందుకు ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిద్దిపేటలోని కోమటి చెరువు, రంగనాయక సాగర్ వంటి సుందరమైన ప్రాంతాలు ఇప్పుడు ఫోటోషూట్లకు కేరాఫ్ అడ్రస్గా మారి, ఎప్పుడూ కళకళలాడుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో మార్కెట్లో డబ్బుల చెలామణి ఆగిపోయింది. రియల్ ఎస్టేట్ పడిపోవడంతో ప్రజల చేతుల్లో డబ్బు లేక శుభకార్యాల ఖర్చులు బాగా



తగ్గించుకుంటున్నారు. దీనివల్ల ఫోటోగ్రాఫర్లకు వచ్చే గిరాకీ, ఆదాయం కూడా సగానికి పడిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వ స్థలం ఇచ్చి, ప్రభుత్వ నిధులతో ప్రత్యేకంగా ఒక భవనం నిర్మించిన ఏకైక ప్రాంతం మన సిద్దిపేట మాత్రమే. ఆ భవనానికి సంబంధించి మిగిలి ఉన్న కొద్దిపాటి పనులను కూడా త్వరలో పూర్తి చేసి, పూర్తిగా వినియోగంలోకి తీసుకొస్తాము. ఫోటోగ్రాఫర్లకు ఉచిత ఓపీ సేవలు అందించే ఉద్దేశంతో హెల్త్ కార్డులు పంపిణీ చేయడం చాలా సంతోషకరం. ఈ కష్టకాలం పోయి ఫోటోగ్రాఫర్లకు మళ్లీ మంచి రోజులు రావాలని, వ్యాపారం బాగా జరిగి మీరంతా ఆర్థికంగా స్థిరపడాలని ఆ దేవుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# 111 జీవో ఎత్తివేస్తామని మీకు హామీ ఇస్తున్నా



సంస్కృతిని చెడగొట్టే వాళ్లకు సరైన బుద్ది చెప్పాలి. తెలంగాణ వస్తే మన ఆడబిడ్డల జీవితాలు మారుతాయని అనుకున్నాం. కానీ అలా జరగలేదు. ఆడబిడ్డలకు కచ్చితంగా మంచి చేసేందుకు నేను పార్టీ పెట్టాను. ఒక ఆడబిడ్డ, మీ సోదరిగా నాకు మీ సమస్యలన్నీ తెలుసు. మన యువతకు కూడా ఉద్యోగాలు రావాల్సి ఉంది. కచ్చితంగా తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తుంది. అప్పుడు యువతకు అవసరమైన ఉద్యోగాలు కల్పిస్తాం. ఎలాంటి గ్యారంటీ లేకుండా వారికి 2 లక్షల నుంచి 20 కోట్ల వరకు రుణాలు అందిస్తామని అన్నారు.

# ఎస్ఐ ఆర్ పైన అందరు అవగాహన పెంచుకోవడం సంతోషం

మొదటిపేజీ తరువాయి...

నిరంతరం పర్యవేక్షించాంఎస్ఐఆర్ కోసం 119 నియోజకవర్గాలు, 17 లోక్ సభ నియోజకవర్గాలకు ఇంఛార్జ్ ల నియమించాలి. అసెంబ్లీ ఇంఛార్జ్ లు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందేఇంఛార్జ్ లు కరెక్ట్ గా పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా చూడొచ్చు. ఇంఛార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజు పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా పనిచేయాలిక్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను ఇంఛార్జ్ మంత్రులు కలవాలి. నేను కూడా 10 రోజులకోసారి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తానునెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం సమయం ఇస్తాపార్టీ కోసం పనిచేయాల్సిందే. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే, నాతో పాటు ఎవరికి మినహాయింపు ఇవ్వొద్దుమాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు, సూచనలు తీసుకోవాలి. )దాదాపు గా నామినేటేడ్ పోస్టులను భర్తీ చేశాంపార్టీ తరుపున ఇప్పుడు వేలాది మంది సర్పంచ్ లున్నారు, మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారువలసలు పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలిపార్టీ నాయకులంతా సమన్వయం తో ముందుకు వెళ్లాలి. నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్తారురాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో బాధ్యత అప్పగించాలిహైదరాబాద్ నగర పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పైన అసెంబ్లీల వారీగా సమావేశాలు పెట్టాలి. ఎస్ఐఆర్ పైన మహిళా కాంగ్రెస్ తరుపున క్లస్టర్ల వారీ గా సమావేశాలు నిర్వహించాలి.

# కొట్యా తండా లో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

**మహబూబాబాద్30:** జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మరిపెడ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొట్యా తండా గ్రామానికి చెందిన చావుల్లా తండా, జాలి తండా, అర్లగడ్డ తండాలలో ఈ రోజు కమ్యూనిటీ కాంటాక్ట్ మరియు ఏరియా డామినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 5:30 గంటల నుంచి 7:30 గంటల వరకు ఇంటింటి తనిఖీలు చేపట్టి సుమారు 100 ఇళ్లు పరిశీలించారు. తనిఖీల్లో రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్లు, పత్రాలు లేని 10 వాహనాలను గుర్తించి విచారణకు తీసుకున్నారు. అలాగే 400 కిలోల నల్ల బెల్లం, 50 లీటర్ల గుడుంబా, 50 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నారు. గుడుంబా తయారీకి సిద్ధం చేసిన 1000 లీటర్ల బెల్లం పులుసును గుర్తించి ధ్వంసం చేశారు. అనంతరం గ్రామస్తులతో అవగాహన సమావేశం నిర్వహించి



చోరీలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, సైబర్ నేరాలు, గంజాయి నివారణ, సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 25 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# చదువే ప్రపంచాన్ని మార్చే అత్యంత శక్తివంతమైన ఆయుధం

మొదటిపేజీ తరువాయి...

నెల్సన్ మండేలా చెప్పిన ప్రపంచాన్ని మార్చే శక్తి విద్యకు ఉంది అనే సూక్తిని ప్రస్తావించిన మంత్రి, చదువుతో పాటు సంస్కారం కూడా జీవితంలో అంతే ముఖ్యమని తెలిపారు. తల్లిదండ్రులను, గురువులను గౌరవించడం, సమాజంతో మమేకం కావడం, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడం అవసరమని సూచించారు. స్నేహ సంఘాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది టీనేజీ బాలికలను పదివేలకు పైగా స్నేహ గ్రూపులుగా ఏర్పాటుచేసి భద్రత, ఆరోగ్యం, పోషకాహారం, విద్య, సాధికారత అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా వాటిని విద్య, వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. "పెళ్లి అయినా, వృద్ధాప్యం వచ్చినా మీతో ఉండేది మీ చదువు, మీ విజ్ఞానం మాత్రమే" అని పేర్కొంటూ ప్రతి బాలిక ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని కోరారు. అంగన్వాడీ యూనిఫార్ముల పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతూ, తెలంగాణకు ఐసిడిఎస్ సేవల బీజం మహబూబ్నగర్ నుంచే పడిందని గుర్తు చేశారు. 1975లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ చిన్నారుల కు పోషకాహారాన్ని అందించే విధంగా ఐసిడిఎస్ సేవలను ప్రారంభించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అంగన్వాడీ సేవలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతోందన్నారు. గర్భధారణ దశ నుంచి మూడేళ్ల వయస్సు వరకు పిల్లల పోషకాహార అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గతంలో లేని యూనిఫార్ములను ప్రస్తుతం అందిస్తున్నామని, 57 రకాల విద్యా, ఆట వస్తువులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. "తొలి ముద్ద" కార్యక్రమం ద్వారా అల్పాహారం, పాలు, గుడ్లు, పోషకాహారం అందిస్తున్నామని వివరించారు."ప్రైవేట్ నర్సరీల్లో అన్నం, పాలు, గుడ్లు ఇవ్వరు. కానీ ప్రభుత్వ అంగన్వాడీల్లో పిల్లల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. ప్రయివేటు బడి వద్దు.. అంగన్వాడి ముద్దు" అని మంత్రి పేర్కొన్నారు. అంగన్వాడీ విద్య పూర్తి చేసుకుని మొదటి తరగతిలో చేరుతున్న చిన్నారులకు విద్యారంభ ధ్రువపత్రాలను మంత్రి అందజేశారు. స్నేహ సంఘాల మాక్ పార్లమెంట్లో బాలికలు విద్య, ఆరోగ్యం, సైబర్ భద్రత, రవాణా, పాఠశాల మౌలిక వసతులు, మహిళా ఉపాధ్యాయుల నియామకం, సానిటరీ న్యాప్కిన్ల పంపిణీ తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు. ప్రభుత్వ పథకాలపై సంబంధిత అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ, ప్రతిపక్షంలో ఉన్న సమయంలో కూడా సీతక్క అసెంబ్లీలో చేసిన చర్చలు అధికారులను ఆలోచింపజేసేవని గుర్తుచేశారు. గ్రామస్థాయిలో బాలికలు తమ సమస్యలను ధైర్యంగా వ్యక్తపరిచే వేదికగా స్నేహ సంఘాలు నిలుస్తున్నాయని తెలిపారు. మహిళల అక్షరాస్యత పెంపు కోసం చేపట్టిన "అమ్మకు అక్షరమాల" కార్యక్రమం ద్వారా లక్షలాది మంది మహిళలు చదవడం, రాయడం నేర్చుకుని వేలిముద్రకు బదులుగా సంతకం చేసే స్థాయికి చేరుకున్నారని అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మహిళా కమిషన్ సభ్యురాలు సదాలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, శాఖ డైరెక్టర్ శృతి ఓజా, పంచాయతీరాజ్ కమిషనర్ మరియు సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, అడిషనల్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అధికారులు, స్నేహ సంఘాల సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు కమిటీ భేటీ

మొదటిపేజీ తరువాయి...

కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉ ద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన ఉ.రా.ఖీబి.ఔని.679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది.



తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

రిపబ్లిక్ హిందుస్థాన్ R. HINDUSTAN
ఆదివారం 31 మే 2026

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి

## కొౌరి కొత్తగూడలో ఏర్పాట్ల పరిశీలన చేసిన కలెక్టర్ హరిత

**సిర్పూర్(యు),కెరమెరి 30:** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కెరమెరి మండలం కొౌరి కొత్తగూడ గ్రామంలో అధికారులు యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హరిత అన్నారు. జూన్ 1న ముఖ్యమంత్రి, మంత్రులు, ఉన్నతాధికారులు గ్రామాన్ని సందర్శించనున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె.హరిత శనివారం ఏర్పాట్లను పరిశీలించారు. అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, దేవిడ్, ఆర్డీఓ లోకేశ్వర్ రావు, గృహ నిర్మాణ శాఖ పీడీ ప్రకాశ్ రావుతో కలిసి గ్రామంలో పర్యటించిన కలెక్టర్, ముఖ్యమంత్రి చేతుల మీదుగా గృహప్రవేశాలు జరగనున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదారుల ఇళ్లనుఅందంగా అలంకరించాలని ఆదేశించారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులకుసూచించారు. ముఖ్యమంత్రి గ్రామస్తులతో సహపంక్తి భోజనం, లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొనే



అవకాశమున్నందున సమావేశ వేదిక వద్ద అన్ని వసతులు కల్పించాలని అన్నారు. హెలిప్యాడ్ నుంచి గ్రామం వరకు స్వాగత తోరణాలు ఏర్పాటు చేయడంతో పాటు రహదారులను సుందరీకరించాలని తెలిపారు. పర్యటన సమయంలో విద్యుత్, తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. పారిశుద్ధ్య పనులనునిరంతరం కొనసాగించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులకు ఘన స్వాగతం పలికేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలఅధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# కొటారిలో కాంగ్రెస్ లో భారీ చేరికలు

## బీఆర్ఎస్ సర్పంచ్ దంపతులతో పాటు గ్రామస్థుల చేరిక
## సీఎం పర్యటనకు ముందు రాజకీయంగా ప్రాధాన్యం



**సిర్పూర్(యు),కెరమెరి 30:** కెరమెరి మండలం కొటారి(కొత్తగూడ )గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి భారీగా చేరికలు జరిగాయి. గ్రామ సర్పంచ్ మదావి శాంతాబాయి–సోనేరావు దంపతులు బీఆర్ఎస్ పార్టీని వీడి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జి అజ్మీర శ్యాం నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, ఇతర గ్రామస్థులు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ సందర్భంగా ఆత్రం సుగుణక్క, నియోజకవర్గ ఇంచార్జీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మడవి శాంతాబాయి మాట్లాడుతూ తమ గ్రామానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడం ఆనందంగా ఉందన్నారు. గ్రామంలో 28 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించడం గ్రామ ప్రజలకు గర్వకారణమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ఇప్పటికే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి, డీసీసీ అధ్యక్షురాలి నాయకత్వంపై విశ్వాసంతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.

జూన్ 1న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొటారి గ్రామంలో పర్యటించి 28 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో ఈ చేరికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఇరుకుల్ల మంగ, డీసీసీ తన కార్యదర్శి గాదవేణి మల్లేష్, అధ్యక్షులు తారీఖ్, కార్యదర్శి నాంపల్లి శంకర్, కార్యవర్గ సభ్యులు భీంరావు,వాంకిడి ఉప సర్పంచ్ దీపక్ ముండే,సుజాయిత్ ఖాన్, మాజీ ఎంపిటిసి సిడాం తిరుపతి,కార్యవర్గ సభ్యులు పెందూర్ సుధాకర్, ఆత్రం భీంరావు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ప్రజల యొక్క.. ప్రజల చేత.. ప్రజల కొరకు ..

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి 30:** ప్రజల యొక్క – ప్రజల చేత – ప్రజల కొరకు ఏర్పడిన ప్రజాస్వామ్యం మన దేశంలో కొనసాగుతూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ నిర్వహణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, ఇతర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా రాజ్యాధికారాన్ని చేపట్టే వారిని ఎన్నుకునే శక్తివంతమైన ఓటు హక్కు ప్రజలకు కల్పించబడిందని తెలిపారు. రాజ్యాంగం దేశాల వారీగా వివిధ రకాలుగా ఉంటుందని, మన దేశంలో అమలులో ఉన్న రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉన్నామని తెలిపారు. శాసనసభ, పార్లమెంట్, సర్పంచ్, మండల పరిషత్, జిల్లా పరిషత్, స్థానిక



సంస్థల ఎన్నికల ద్వారా ప్రజాప్రతినిధులను ఎన్నుకునే స్వేచ్ఛ కలిగి ఉన్నామని, రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘాల ఆధ్వర్యంలో ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని, సరైన నాయకులను ఎన్నుకునే స్వేచ్ఛ, హక్కు ప్రతి ఓటరుకు ఉంటుందని తెలిపారు. ఎన్నికలలో ప్రజలకు కల్పించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలలో గెలుపొందిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీతనంతో వ్యవహరించాలని తెలిపారు. ప్రజలకు కల్పించిన హక్కులు, చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి ఒక్కరు చదువుకోవాలని తెలిపారు. విద్య అనేది ఉద్యోగం కోసం మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి అంశాన్ని తెలుసుకోవాలని, జ్ఞానం సంపాదించుకోవాలని, హక్కులు, చట్టాలు తెలుసుకోవాలని, విద్యార్థిని, విద్యార్థులు ఆత్మ రక్షణ విద్య నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లల కోసం పడుతున్న కష్టాలు తెలుసుకోవాలని, ఏకాగ్రత, పట్టుదలతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. మహిళల రక్షణ, పోషణ, స్వావలంబన, సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. దేశంలో అనేక రకాల మతాలు, కులాలు, విభిన్న సంస్కృతులు ఉన్నప్పటికీ అందరం కలిసి జీవిస్తున్నామని, మనది యువ భారత దేశమని, దేశ భవిష్యత్తు యువతదేనని అన్నారు. భౌగోళికంగా, ఆర్థికంగా మన దేశం పటిష్టంగా ఉందని, దేశ భవిష్యత్తులో విద్య అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉందని తెలిపారు. అక్షరాస్యతలో మంచిర్యాల జిల్లాలో ముందంజలో ఉంచాలని, జిల్లా ప్రజల సంక్షేమం కోసం అధికార యంత్రం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

## అనిల్ అన్న యువ సైన్యం' ఫౌండర్ జువ్వాజీ అనిల్ గౌడ్
## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ల పంపిణీ

**తిర్యాణి 30:** యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని 'అనిల్ అన్న యువ సైన్యం' ఫౌండర్ జువ్వాజీ అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు. శనివారం తిర్యాణి మండలంలోని రాళ్ల కన్నేపల్లి గ్రామంలో కొనసాగుతున్న సమ్మర్ క్యాంప్ క్రీడాకారులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, సరైన ప్రోత్సాహం అందిస్తే వారు జాతీయ స్థాయికి ఎదుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండి క్రీడలను కెరీర్‌గా



ఎంచుకోవాలని కోరారు. క్రీడాకారులకు తమ ఫౌండేషన్ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ ?కార్యక్రమంలో తిర్యాణి సర్పంచ్ మాడవి రాజేష్, తలండి సర్పంచ్ నైతం మంగు, నాయకపుగూడ సర్పంచ్ ఎదుల సుమలత శ్రీనివాస్, ఉపసర్పంచ్ కుదురుపాక పవన్, పి.టి. కోచ్ కుర్సెంగా శ్రీనివాస్, కుర్సెంగా భీం రావు, కె. రాహుల్, ఎస్. వెంకటేష్, కె. రవి, జూగాతీరావు, పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వైపు అడుగు చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాట

## జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

**మంచిర్యాల ప్రతినిధి 30:** అంగన్వాడి వైపుగా చిన్నారులు వేసే ప్రతి అడుగు బంగారు భవిష్యత్తుకు బాట అని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని రామ్ నగర్ సెక్టార్ లో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి సి డి పి ఓ విష్ణు ప్రియ, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ




అధికారి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల సంక్షేమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు లను నమోదు చేసి వారి శారీరక, మానసిక ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పోషణ్ అభియాన్ లో భాగంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యం, పోషణ, విద్యతో పిల్లల భవిష్యత్తు ప్రగతి బాటలో నడిపేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికులకు రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలి

## జీపీ ఉద్యోగుల సంఘం డిమాండ్
## జూన్ 1న రాష్ట్రవ్యాప్త సమ్మెకు పిలుపు

**తిర్యాణి 30:** గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, ప్రతి నెల 1వ తేదీనే జీతాలు చెల్లించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరిక శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన యూనియన్ మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు ఇచ్చే విధానాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జూన్ 1న సీఎం జిల్లా పర్యటన, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కార్మికుల వేతనాలు పెంచుతూ తక్షణమే జీవో విడుదల చేయాలని కోరారు. ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు కాని కార్మికుల వివరాలను వెంటనే నమోదు చేయాలని,



మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలతో పాటు యూనిఫాం, షూస్, శానిటేషన్ కిట్లు అందజేయాలని, ప్రతి ఒక్కరికీ రూ.10 లక్షల ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై జూన్ 1న చేపట్టే రాష్ట్రవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని, జిల్లాలోని పంచాయతీ సిబ్బంది అంతా ఇందుకు సంఘీభావం తెలపాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు గుండం శంకర్, కార్యదర్శి ఆడె లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సురేష్, మారుతి, నాయకులు జంగు కేశవరావు, బొమ్మెర రావు, వివిధ గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ

## పుస్తకాన్ని స్వీకరించిన కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్

**మంచిర్యాల 30:** మంచిర్యాల జిల్లా సీసీసీ సింగరేణి గెస్ట్ హౌస్ శనివారం మాజీ కేంద్ర మంత్రి, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ జీవిత విశేషాలతో కూడిన 'ప్రజల కొరకు' ఆత్మకథ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసిపేట మండల అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్ బండారు దత్తాత్రేయ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, ఆయన చేతుల మీదుగా ఆత్మకథ పుస్తకాన్ని స్వీకరించారు. దశాబ్దాలుగా ప్రజా సేవలో, కార్మిక రంగంలో దత్తాత్రేయ చేసిన కృషిని, ఆయన రాజకీయ ప్రస్థానాన్ని సంపత్ కుమార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కెరమెరిలో నేడు జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

## జీసీసీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి..
## రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచన
## జిసిసి డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్


**సిర్పూర్(యు),కెరమెరి 30:** ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రంలోని ఆదివాసి భవనంలో గిరిజన సహకార సంస్థ (జీసీసీ) ఆధ్వర్యంలో ఆదివారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు జీసీసీ డివిజనల్ మేనేజర్ గుడిమళ్ల సందీప్ కుమార్ తెలిపారు. కొనుగోలు కేంద్రం ప్రారంభానికి సంబంధించి శనివారం ఆయన ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. రైతులు తమ జొన్న పంటను నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు ఎకరానికి 10 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేపడతామని తెలిపారు. జొన్నలకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ.3,699గా ఉందన్నారు. రైతులు



మధ్యదళారులను ఆశ్రయించి నష్టపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ తారాచంద్, జీసీసీ సిబ్బంది సత్యనారాయణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన విజయవంతం చేయాలి: కలెక్టర్

**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 30:** జూన్ 1న జరిగే సీఎం జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ కే. హరిత అధికారులతో జూమ్ సమావేశం నిర్వహించారు. కాగజ్‌నగర్ ఎక్స్ రోడ్డు సభకు మహిళా సంఘాలను బస్సుల్లో తరలించాలని, ప్రతి బస్సుకు ఇద్దరు ఇంచార్జులు, తాగునీరు, ఓఆర్ఎస్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సాయంత్రం 4.30కి ప్రజలు సభాస్థలికి చేరాలని, ఎండ నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ దేవిడ్, డీఆర్‌డీవో, డీపీవో తదితరులు పాల్గొన్నారు.



# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం:

## పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్ 30: కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ మరియు క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ జారీ చేసిన ముఖ్యమైన ఆదేశాలు నేపాలి మరియు ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరి.కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని సిపి తెలిపారు. ఇతర రాష్ట్రాలు మరియు దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను, వారి అధికారిక గుర్తింపు కార్డుల తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.?సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్:భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్ మరియు రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు.అందువల్ల, పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు యొక్క పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై కఠిన నిఘా:సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు 24 గంటలూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. పాత నేరస్థుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ, నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.మాల్ఖానాల సమర్థవంతమైన నిర్వహణ:పోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు వస్తువుల గది నిర్వహణ అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు.మాల్ఖానాలోని ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని, వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ సిసిఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలి,

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల ప్రతినిధి 30: రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా ప్రక్రియలను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎ సి సి ప్రాంతంలో గల హనుమాన్ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతి, నిల్వ ప్రక్రియలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.మందమర్రి మండల కేంద్రంలోని శ్రీ వాసవి, అంబికా సాయి, సప్తగిరి రైస్ మిల్లులతో పాటు సారంగపల్లి, పొన్నారం గ్రామాలలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహసిల్దార్ సతీష్ కుమార్ తో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు, నిల్వ, ధాన్యం దిగుమతి, సి ఎం ఆర్ ప్రక్రియలను పరిశీలించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని

# అధికారుల అండతోనే చెరువు కబ్జా

## కోరుకొండ మండలం నిడిగట్లలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలుత



కోరుకొండ 30: తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామంలో చెరువును అక్రమంగా తవ్వేస్తున్నారు.అధికారుల అండదండలతోనే ఈ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.పట్టపగలే దోపిడీగ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ చెరువును కొందరు వ్యక్తులు జేసీబీలతో తవ్వేసి మట్టిని తరలిస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో లారీతో మట్టిని బయటి ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. "పట్టపగలే తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కళ్లు మూసుకున్నారు" అని స్థానికులు మండిపడుతున్నారు.మామూళ్ల' మత్తులో అధికారులు?"అధికారులకు మామూళ్లు ముట్టకపోతే ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతాయా?" అని గ్రామంలో చర్చ జరుగుతోంది. కంప్లైంట్ చేసినా చర్యలు లేవని, పైగా ఫిర్యాదు చేసిన వారినే బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భవిష్యత్తుకు గండిచెరువును ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోంది. భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసవిలో తాగునీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు, సాగుకు నీరందక తీవ్ర ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రజల డిమాండ్ 1. నిడిగట్ల చెరువులో అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి. 2. తవ్వకాలకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. 3. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి మట్టిని సీజ్ చేయాలి.జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నిడిగట్ల చెరువును కాపాడాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# చట్టాలపై మహిళలు, బాలికలకు అవగాహన అవసరం: కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 30:** ఆసిఫాబాద్: ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో మహిళా వారోత్సవాల్లో భాగంగా శనివారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ కే. హరిత మాట్లాడుతూ మహిళలు, బాలికలు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చట్టాలు తీసుకువచ్చాయని, సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. బాల్య వివాహాల సమాచారం ఉంటే వెంటనే అధికారులకు తెలియజేయాలని, విద్యార్థులు పాఠశాలలను దేవాలయాలుగా భావించాలని కోరారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పరీక్షలో ఉత్తీర్ణులైన 74 ఏళ్ల మెస్రం జిజాబాయిని కలెక్టర్ శాలువాతో సన్మానించారు. మాక్ పార్లమెంట్ ద్వారా హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డీఆర్‌డీవో దత్తారావు, డీడబ్ల్యూఓ స్వరూపారాణి, డీఎంహెచ్‌వో సీతారాం, మహిళా సమాఖ్య ప్రతినిధి ప్రమీల, మహిళలు, బాలికలు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ధాన్యం దిగుమతి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



**,మంచిర్యాల ప్రతినిధి 30:** జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసి కేటాయించబడిన రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతి ప్రక్రియ నిబంధనల ప్రకారం చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని జైపూర్ మండలం రసూల్ పల్లి లోని బి వై ఎస్ రైస్ మిల్లును మండల తహసిల్దార్ వనజా రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు చేపట్టి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లులు, గోదాములకు తరలించబడిన ధాన్యం దిగుమతిని వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ధాన్యం దిగుమతికి సరిపడా హమాలీలను సమకూర్చడం జరిగిందని, ధాన్యం దిగుమతి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పౌర సంబంధాల అధికారి బ్రహ్మ రావు, లక్షెట్టిపేట మండల తహసీల్దార్ దిలీప్ కుమార్, ఎ.పి.ఎం., ఐ.కె.పి. గుత్తేదారు లతో ధాన్యం కొనుగోలుపై సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంబలి పంపిణీ



**,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 30:** వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో బాటసారులు, సామాన్య ప్రజల దాహార్తిని తీర్చేందుకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తోంది. ఆసిఫాబాద్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతి శనివారం యు బి వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి పంపిణీ కేంద్రాన్ని స్థానిక ప్రముఖులు సందర్శించి నిర్వాహకులను అభినందించారు. యు బి వై ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉబెద్ బిన్ యహియా (తారిఖ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం గత పదేళ్లుగా నిరంతరంగా కొనసాగుతుండటం విశేషం. ప్రతి ఏడాది వేసవి కాలంలో ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా, సొంత వ్యయంతో ప్రజలకు అంబలి పంపిణీ చేయడం ఆయన సేవా దృక్పథానికి నిదర్శనమని పలువురు కొనియాడారు. సమాజంలో అవసరమైన సమయంలో ప్రజలకు అండగా నిలవడం గొప్ప విషయమని పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడంలో, ప్రజా సేవలో తారిఖ్ ఎప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. ఆయన పదేళ్ల సేవా ప్రస్థానం యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని అన్నారు. జిల్లాలో ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యు బి వై ఫౌండేషన్ సభ్యులు అబ్దుల్లా బాహెతం, ఇస్మాయిల్ సహాబ్, అబ్దుల్ ముబాషిర్, ఓమర్ అఫారి, ఫరఖాన్, మాజ్ భాకరాబే, సాయిద్ యాఫైతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబలి పంపిణీ కేంద్రం వద్ద రోజూ పలువురు బాటసారులు, కార్మికులు, ప్రజలు అంబలిని స్వీకరిస్తూ నిర్వాహకుల సేవలను అభినందిస్తున్నారు

# ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి.మే 30:** జిల్లాలో ధాన్యం దిగుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్‌లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా అవసరమైన హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా లారీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలకమైన ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీలు



**ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి 30:** జూన్ 1న కెరమెరి మండలం కొఠారి గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడలో ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం అధికారులు పరిశీలించారు. ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతికా పంత్, ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సంయుక్తంగా పర్యటన స్థలాన్ని సందర్శించారు.ముఖ్యమంత్రి రాక కోసం ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్‌ను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. పర్యటన సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం రెబ్బెన మండలం కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను ఇరువురు ఎస్పీలు పరిశీలించారు. సభా ప్రాంగణం, పార్కింగ్ ప్రాంతాలు, ప్రజల రాకపోకలకు ఏర్పాటు చేస్తున్న ఎంట్రీ-ఎగ్జిట్ మార్గాలను డ్రోన్ సాయంతో పరిశీలించారు.భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.

# మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు.



**కమాన్ పూర్,మే 30.** కమన్ పూర్ మండలం పెంచికల్ పేట్ గ్రామములోరాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.కమాన్ పూర్ మండలకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నూనెటి మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో ఐటి మరియుపరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చొప్పరి శేఖర్, పల్లె కనుకయ్య, ఐలవేనా మల్లేష్,దబ్బుట రాజేష్, దాడి ఎల్లయ్య, గోడిశేల రాజు, రమేష్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట.

**కమాన్ పూర్ మే 30:** అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ అన్నారు. మంథనిసీడీపీఓ పుష్పలత ఆధ్వర్యంలో చిన్నారులకు యూనిఫారాలను అందజేశారు.రాష్ట్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ చేస్తున్నట్లు మంథని ఐ.సి.డి. ఎస్ సీ.డీ.పీ.ఓ ఉప్పులేటి.పుష్పలత అన్నారు. మండల కేంద్రమైన కమాన్ పూర్ లో శనివారం స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణతో కలిసి చిన్నారులకు స్కూల్ యూనిఫామ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పల్లె అనిత, అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, కుమారి నాగసరోజన తదితరులు పాల్గొన్నారు. పెంచికల్‌పేట్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారులకు గ్రామ సర్పంచ్ పల్లె మాధవి-నారాయణ ఆధ్వర్యంలో యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చిన్నారుల విద్యాభివృద్ధి, వారి సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు. అంగన్వాడి దశ నుంచే పిల్లల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో యూనిఫామ్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. యూనిఫామ్‌లు అందుకున్న చిన్నారులు ఆనందం వ్యక్తం చేయగా, వారి తల్లిదండ్రులు సర్పంచ్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలోని ప్రతి చిన్నారి విద్యాభ్యాసానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని సర్పంచ్ పల్లె మాధవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఈశ్వరి, కౌసల్య పాల్గొన్నారు.